WILLIAMSVILLE CENTRAL SCHOOL DISTRICT
Est. 1893

| | |
|---|---|
| పుస్తకం | డిస్ట్రిక్ట్ విధానాలు |
| విభాగం | 7000 విద్యార్థులు |
| టైటిల్ | స్కూల్ డే సమయంలో ఇంటర్నెట్-ఎనేబుల్ చేయబడిన పరికరాల వినియోగం |
| కోడ్ | 7316 |
| స్థితి | యాక్టివ్ |
| స్వీకరించబడింది | జూలై 1, 2025 |

## 7316 స్కూల్ డే సమయంలో ఇంటర్నెట్-ఎనేబుల్ చేయబడిన పరికరాల వినియోగం

పాఠశాల నడిచే రోజుల్లో పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఇంటర్నెట్-ఎనేబుల్ కలిగిన పరికరాలను ఉపయోగించడం నిషేధించడం కోసం ఉద్దేశించిన ఈ విధానాన్ని అభివృద్ధి చేయడానికి టీచర్లు, అడ్మినిస్ట్రేటర్లు, పేరెంట్స్ మరియు విద్యార్థులతో సహా, స్థానిక వాటాదారులతో కూడా డిస్ట్రిక్ట్ సంప్రదించింది. పాఠశాల జరిగే రోజుల్లో వ్యాప్తంగా విద్యార్థులు వారి విద్యా బాధ్యతల మీదే దృష్టి కేంద్రీకరించేలా చూడడాన్ని ఈ విధానం లక్ష్యంగా పెట్టుకుంది. హోమ్‌రూమ్, భోజన సమయం, విశ్రాంతి సమయం, స్టడీ హాల్స్ మరియు పాసింగ్ సమయం లాంటి అన్ని బోధన మరియు బోధనేతర సమయాలు ఇందులో భాగంగా ఉంటాయి.

ఈ విధానం ప్రయోజనాల కోసం, క్రింది నిర్వచనాలు వర్తించబడుతాయి:

a) "ఇంటర్నెట్-ఎనేబుల్‌గా ఉండే పరికరాలు" అంటే ఏదైనా స్మార్ట్ ఫోన్, టాబ్లెట్, స్మార్ట్‌వాచీ లేదా ఇంటర్నెట్‌కి కనెక్ట్ కాగల మరియు సోషల్ మీడియా అప్లికేషన్లతో సహా, ఇంటర్నెట్‌లోని కంటెంట్‌కి యాక్సెస్ కావడానికి వినియోగదారుని అనుమతించగల సామర్థ్యం కలిగిన ఇతర పరికరాలు వీటి క్రిందకు వస్తుంది;

"ఇంటర్నెట్-ఎనేబుల్ చేయబడిన పరికరాలు"లో ఇవి భాగం కావు:

1. ఇంటర్నెట్‌కి కనెక్ట్ కాలేని లేదా ఇంటర్నెట్‌లోని కంటెంట్‌కి ప్రాప్యత పొందడానికి వినియోగదారుని అనుమతించలేని సెల్యులార్ ఫోన్లు లేదా ఇతర కమ్యూనికేషన్ పరికరాలు లాంటి నాన్-ఇంటర్నెట్-ఎనేబుల్ చేయబడిన పరికరాలు; లేదా
2. విద్యా ప్రయోజనం కోసం ఉపయోగించే డిస్ట్రిక్ట్, ఛార్టర్ స్కూల్ లేదా బోర్డ్ ఆఫ్ కోపరేటివ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ (BOCES) ద్వారా సరఫరా చేయబడిన ఇంటర్నెట్-ఎనేబుల్ చేయబడిన పరికరాలు.

b) హెడ్‌ఫోన్లు, హెడ్‌సెట్లు మరియు ఇయర్‌బడ్‌లు లాంటి వాటిని ఇంటర్నెట్‌కి కనెక్ట్ చేసిన పరికరానికి కనెక్ట్ చేయాలి కాబట్టి, అవి కూడా ఈ విధానం క్రిందకు వస్తాయి.

c) "స్కూల్ డే" అంటే, విద్యా చట్టం సెక్షన్ 3604లోని ఉప విభాగం 7 ప్రకారం, అన్ని బోధనా సమయాల్లో మరియు బోధనేతర సమయాల్లో అవసరమైన ప్రతి బోధనా దినం మొత్తం అని అర్థం. హోమ్‌రూమ్ పీరియడ్‌లు, భోజన సమయం, విశ్రాంతి సమయం, స్టడీ హాల్స్ మరియు పాసింగ్ సమయం లాంటి వాటికే పరిమితం కాకుండా, ఇవి కూడా అందులో భాగంగా ఉంటాయి.

d) "స్కూల్ గ్రౌండ్స్" అంటే, ఒక డిస్ట్రిక్ట్ ఎలిమెంటరీ, ఇంటర్మీడియట్, జూనియర్ హై, ఒకేషనల్ లేదా హై స్కూల్, ఒక చార్టర్ స్కూల్ లేదా BOCES ఫెసిలిటీ సంబంధిత రియల్ ప్రాపర్టీ సరిహద్దులోని ఏదైనా భవనం, నిర్మాణం, అథ్లెటిక్ క్రీడా స్థలం, ప్లేగ్రౌండ్ లేదా అందులో భాగమైన భూమి లేదా దాని మీద లేదా దాని లోపలి భాగం అని అర్థం.

సాధారణంగా పాఠశాల జరిగే రోజుల్లో పాఠశాల ఆవరణలో ఎక్కడ కూడా ఇంటర్నెట్-ఎనేబుల్ చేయబడిన పరికరాలు ఉపయోగించడం నుండి విద్యార్థులు నిషేధించబడ్డారు.

అయితే, పాఠశాల జరిగే రోజుల్లో పాఠశాల ఆవరణలో ఇంటర్నెట్-ఎనేబుల్ కలిగిన పరికరాన్ని ఉపయోగించడానికి విద్యార్థులకి క్రింది సందర్భాల్లో అధికారం ఉండొచ్చు:

a) ఒక నిర్దిష్ట విద్యా ప్రయోజనం కోసం టీచర్, ప్రిన్సిపాల్ లేదా డిస్ట్రిక్ట్ ద్వారా అధికారం ఇవ్వబడినప్పుడు;

b) విద్యార్థి ఆరోగ్య సంరక్షణ నిర్వహణ కోసం అవసరమైన చోట;

c) అత్యవసర పరిస్థితుల్లో బిల్డింగ్ అడ్మినిస్ట్రేటర్ సూచన మేరకు;

d) అనువాద సేవల కోసం;

e) కుటుంబ సభ్యుడి సంరక్షణ మరియు క్షేమం కోసం నిరంతరం బాధ్యత వహించే విద్యార్థి సంరక్షకుడి కోసం స్కూల్ సైకాలజిస్ట్, స్కూల్ సోషల్ వర్కర్ లేదా స్కూల్ కౌన్సెలర్ ద్వారా సమీక్షించబడి మరియు వారి నిర్ణయం మేరకు సందర్భోచితంగా; లేదా

f) చట్టం మేరకు అవసరమైన చోట.

విద్యార్థికి సంబంధించి క్రింది సందర్భాల్లో ఇంటర్నెట్-ఎనేబుల్ చేయబడిన పరికరాన్ని ఉపయోగించడానికి విద్యార్థులు అనుమతించబడాలి:

a) వ్యక్తిగతీకరించిన విద్యా కార్యక్రమం (IEP); లేదా

b) సెక్షన్ 504 ప్లాన్.

**సెల్ ఫోన్లతో సహా ఇంటర్నెట్-ఎనేబుల్ చేయబడిన పరికరాల ఆన్-సైట్ స్టోరేజ్**
పాఠశాల జరిగే రోజుల్లో విద్యార్థులు వారి ఇంటర్నెట్-ఎనేబుల్ చేయబడిన పరికరాలను నిర్దేశిత ఆన్-సైట్ స్టోరేజ్ ప్రాంతాల్లో నిల్వ చేయాలి. ఆన్-సైట్ స్టోరేజ్‌లుగా పేర్కొనే వాటిలో స్టూడెంట్ లాకర్లు, టీచర్-నిర్దేశిత స్టోరేజీ సిస్టమ్ (ఎలిమెంటరీ) లేదా స్కూల్‌లోని మెయిన్ ఆఫీస్‌లోని సురక్షిత స్టోరేజీ ప్రాంతాలు ఉండవచ్చు. అయితే, ఆ ప్రదేశాలు వీటికే పరిమితం కాదు. నిర్దేశిత ఆన్-సైట్ స్టోరేజీ ప్రాంతాలు విద్యార్థులకు సులభంగా అందుబాటులో ఉండాలి మరియు విద్యార్థులు వారి పరికరాలను సురక్షితంగా ఉంచడానికి అవి తగిన భద్రత అందించాలి. పరికరాలను నిల్వ చేయడానికి మరియు తిరిగి తీసుకోవడానికి సంబంధించిన విధానాలను జిల్లా తెలియజేస్తుంది, అందించిన ఆన్-సైట్ స్టోరేజీ సౌకర్యాలు ఉపయోగించడంలో విద్యార్థులు వారి బాధ్యతలు అర్థం చేసుకునేలా చేస్తుంది.

**పాఠశాల జరిగే రోజుల్లో విద్యార్థులను తల్లిదండ్రులు సంప్రదించడానికి పద్ధతులు**
అవసరమైన సంభాషణ కోసం వీలు కల్పించడానికి, తల్లిదండ్రులు లేదా తల్లిదండ్రుల సంబంధీకులు ఈ విధానానికి కట్టుబడి పాఠశాల జరిగే గే సమయాల్లో వారి విద్యార్థిని సంప్రదించడం కోసం క్రింది పద్ధతులు ఉపయోగించవచ్చు:

a) స్కూల్ ఆఫీస్ ఫోన్: తల్లిదండ్రులు లేదా తల్లిదండ్రులతో సంబంధం కలిగిన వ్యక్తులు స్కూల్ మెయిన్ ఆఫీస్‌కి కాల్ చేయవచ్చు మరియు ఆ సందేశాలు ఆఫీస్ సిబ్బంది ద్వారా విద్యార్థికి పంపవచ్చు లేదా విద్యార్థిని ఆఫీస్‌కి పిలిపించి, వారి తల్లిదండ్రులతో లేదా తల్లిదండ్రులతో సంబంధం కలిగిన వ్యక్తితో మాట్లాడించవచ్చు.

b) క్లాస్‌రూమ్ టెలిఫోన్ సిస్టమ్: అత్యవసర పరిస్థితుల్లో, క్లాస్ రూమ్ టెలిఫోన్ ఉపయోగించడం ద్వారా, క్లాస్ రూమ్ టీచర్‌కి స్కూల్ మెయిన్ ఆఫీస్ నేరుగా విషయం తెలియజేయవచ్చు. మెయిల్ ఆఫీస్‌కి నివేదించవలసిందిగా విద్యార్థులను కోరవచ్చు.

c) తల్లిదండ్రులు లేదా సంరక్షకులు వారి చిన్నారికి మెసేజ్ పంపడం కోసం WITS మెయిల్ ఉపయోగించవచ్చు.

d) రాతపూర్వక గమనికలు: తల్లిదండ్రులు లేదా తల్లిదండ్రులతో సంబంధం కలిగిన వ్యక్తులు వారి రాతపూర్వక గమనికలను స్కూల్ మెయిన్ ఆఫీస్‌కి అందించవచ్చు. ఆ తర్వాత, అవి స్కూల్ సిబ్బంది ద్వారా విద్యార్థికి అందజేయవచ్చు.

తల్లిదండ్రులు లేదా తల్లిదండ్రులతో సంబంధం కలిగిన వ్యక్తులు వారి విద్యార్థిని సంప్రదించే పద్ధతులు గురించి వారు వారి విద్యార్థిని స్కూల్‌లో చేర్పించిన సమయంలో మరియు ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలో లిఖితపూర్వకంగా తెలియజేస్తారు.

**పాఠశాల జరిగే సమయంలో ఇంటర్నెట్-ఎనేబుల్ చేయబడిన పరికరాలు యాక్సెస్ చేయడం కోసం విద్యార్థి క్రమశిక్షణ**
ఈ విధానాన్ని ఉల్లంఘించి ఇంటర్నెట్-ఎనేబుల్ చేయబడిన పరికరాలకు ప్రాప్యత పొందిన కారణంతో విద్యార్థిని సస్పెండ్ చేయడం నుండి డిస్ట్రిక్ట్ నిషేధించబడింది. అయితే, పెద్దవాళ్లు అడిగినప్పుడు ఎలక్ట్రానిక్ పరికరం చూపించడానికి విద్యార్థి నిరాకరించిన పక్షంలో, అవిధేయతకు పాల్పడిన కారణంతో ఆ విద్యార్థిని సస్పెండ్ చేయవచ్చు.

**విధానం పోస్ట్ చేయడం మరియు అనువాదం**
డిస్ట్రిక్ట్ తన వెబ్‌సైట్‌లో స్పష్టంగా కనిపించే విధంగా మరియు అందుబాటులో ఉండే ప్రదేశంలో ఈ విధానాన్ని పోస్ట్ చేస్తుంది. డిస్ట్రిక్ట్‌లో ఇంగ్లీషులో-పరిమిత ప్రావీణ్యం కలిగిన వ్యక్తులు మాట్లాడే 12 సర్వ సాధారణ ఇంగ్లీషు-యేతర భాషల్లోకి ఈ విధానం సంబంధిత అనువాదలు అనేవి విద్యార్థి లేదా విద్యార్థి తల్లిదండ్రులతో సంబంధం కలిగిన ఇతర వ్యక్తులు అభ్యర్థించిన పక్షంలో అందించబడతాయి.

**నివేదిక మరియు ఉపశమన యాక్షన్ ప్లాన్**
సెప్టెంబర్ 1, 2026 నుండి మరియు ఆ తర్వాత ప్రతి సంవత్సరం, మునుపటి విద్యా సంవత్సరంలో డిస్ట్రిక్ట్‌లో ఈ విధానం అమలు గురించి వివరిస్తూ, డిస్ట్రిక్ట్ దాని వెబ్‌సైట్‌లో వార్షిక నివేదిక ప్రచురిస్తుంది. ఈ విధానం అమలు చేయడంలో ఏవైనా జన సంబంధిత అసమానతలు గురించి విశ్లేషించడం మరియు నిబంధనలు పాటించని కారణంగా క్రమశిక్షణా చర్య ఎదుర్కొన్న విద్యార్థుల గురించిన వివరాలను వారిని వ్యక్తిగతంగా గుర్తించలేని వివరాలతో పేర్కొనడం ఉంటుంది. గణాంకపరంగా, గణనీయమైన విభిన్న అమలు ప్రభావం గుర్తించిన పక్షంలో, ఈ నివేదికలోనే ఉపశమన కార్యాచరణ ప్రణాళిక ఉంటుంది.

చట్టపరమైన విద్యా చట్టం § 2803